ద్రౌపది:—ఇంతకీ—టీ డస్టు యిస్తారా? యియ్యరా?

సింహ:—నీ కాలిమీద పడతా—కౌగలి యియ్యవూ?

ద్రౌపది:—హల్లాగా?

సింహ:—మరి నా వొళ్లు పనసకాయల్లే గరిపాడ వొద్దూ? (దగ్గరికొస్తాడు.)

ద్రౌపది:—రట్—ఆగు!

సింహ:—(అదిరిపడి) క్రాఫు ఎగరేస్తాడు.

ద్రౌపది:—నేను వెళ్ళి పోవొచ్చా!

సింహ:—అప్పుడే?

ద్రౌపది:—మరి నేను వచ్చినపని అయిందిగా?

సింహ:—నాకు ప్రేమ భిక్ష పెట్టవూ?

ద్రౌపది:—నాకోసం నువ్వు ఏంత్యాగం చేస్తావ్?

సింహ:—నా ప్రాణాలు అయిదూ అర్పిస్తా.

ద్రౌపది:—(పక్కని ఉన్న ఇనపగుదియ అతనికి తెలియకుండా పట్టుకుని.) అయితే ఇల్లారా!

సింహ:—(వొస్తాడు.)

ద్రౌపది:—అల్లాపో

సింహ:—(పోతాడు).

ద్రౌపది:—యిల్లావొచ్చి అటు మొహం పెట్టికూర్చో.

సింహ:—(అల్లాగే కూర్చుంటాడు.)



ద్రౌపది:—(వెనుక పాటున తపీమని గుదియ పెట్టిహాడి నెత్తిన కొడుతుంది. సింహబలుడి వొళ్లంతా నెత్తురు మయం.)

(ఇవతలకు వొచ్చి) ఇవాళతో అజ్ఞాతవాసం సంపూర్తి ఇకముందుచూసే రక్త ప్రవాహానికి యిది మొదటి అనుభవం. త్రాష్టుడు! వెళ్లి యీ వార్త భీముడితో చెప్తా.

[తెర.]

నమూనా ఉచితము




ఇండోబామ్

ఇతర అంజనములు, బాములవలె మండదు. ఒకతూరి వాడినవారు మరల మరల వాడుచు స్నేహితులకు సిఫారసు జేయుచున్నారు. తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు, వాయువుపోట్లు, వెన్నుపోటు, బెణుకులు, పంటినొప్పి, జలుబు, దగ్గు మొదలగు బాధలను పోగొట్టును. అమూల్యమగు ఓషధులచే తయారు కాబడినది. బాధగల సలమున పంపుతో తోమిన చర్మమునందు ప్రవేశించి బాధను పోగొట్టును. అన్నివిధములగు నొప్పులకు బాధలకు సిద్ధౌషధము. ప్రతిచోటను ఏజెంట్లు కావలయును.

చక్కని డబ్బీ సహా బుడ్డి 1-కి రు. 0-8-0. బుడ్లు 3-కి రు. 1-4-0.

పోస్టు ఖర్చులు వేరు.

కార్నిక్ బ్రదర్స్, గిర్గాం, బొంబాయి. 4.